

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,1 జూన్ 2025

8 పేజీలు






# మాది పేదల కోసం పని చేసే ప్రభుత్వం





- ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభం
- నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు నింపుతాం
- ఏపీలో సీబీఎన్ ఉన్నాడు...పెట్టుబడులతో రమ్మని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చా
- ప్రతినెలా 1వ తేదీ నుంచి 15 వరకు దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ
- దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దే అందజేత
- గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారు - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలోనే ఏడాదికి రూ. 34వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని, భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతామని చెప్పారు. అవినీతి లేని వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారని,రాజకీయ ముసుగులో నేరాలు-ఘోరాలకు పాల్పడ్డారని అన్నారు.ఇప్పుడు ప్రజాప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారనిఅన్నారు. తప్పుచేసేవారిని చండ శాసనుడిలా వెంటాడుతానని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరులో పేదల సేవలో



కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈసందర్భంగాఉపాధిహామీ శ్రామికులురత్నమ్మ,మరియమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**పింఛన్లతో పేదల కళ్లలో ఆనందం..** మనది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం. మన దేశంలో పింఛన్లు ప్రతి నెలా 64 లక్షల మందికి ఇస్తున్నాం. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించాం అన్నారు. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్మైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం అన్నారు. భర్త చనిపోతే భార్యకు పెన్షన్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం.

- తరువాయి 2లో..

## కడపలో పదికి పది అనేది చంద్రబాబు పగటి కల



**- జమ్మలమడక నాగమణి**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలుపరచడంలో విఫలమైన చంద్రబాబు కడపలో పదికి పది సీట్లు సాధిస్తామని పగటి కలలు కంటున్నారని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. కడప జగన్ అడ్డా అని తెలిసికూడా ఆడంబరం కోసం కడపలో మహానాడు నిర్వహించి అది విజయవంతం కాకపోయేసరికి చంద్రబాబు ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాక గొప్పలు చెప్పుకుంటున్నారని ఆమెఅన్నారు. ఏడాది కాలంగా ప్రకటించిన సూపర్ సిక్స్ ఎప్పుడు అమలు చేస్తారా అనే ప్రజలు ఎదురుచూస్తుంటే అవి అమలు పరచలేదు సరిగదా కొత్త మోసాలతో వింత పోకడలతో, మోసపు మాటలతో ప్రజలను మభ్యపట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏంచేశారని చంద్రబాబు ప్రభుత్వానికి పదికి పది ప్రజలు ఇస్తారని,

- తరువాయి 2లో..

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వనమాడి కొండబాబు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందనడానికి ప్రస్తుతం ఇస్తోన్న ఫెన్షన్లు ఒక నిదర్శనమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం సందర్భంగాఒకరోజు ముందుగానే లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా పెన్షన్ నగదు అందజేస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.స్థానిక 15వ డివిజన్ ఏటిమొగ నందు నిర్వహించిన కార్యక్రమంలో కొండబాబు పాల్గొని లబ్దిదారులకు ఫెన్షన్లనగదుమొత్తాన్ని అందజేశారు.ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం



అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ పాలన కొనసాగిస్తుంద, కూటమి నాయకులు సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతి నెలా ఒకటవ తేదీనే లబ్దిదారులకు ఫెన్షన్లు పంపిణీ చేసేందుకు

- తరువాయి 2లో..

# మాది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. నేడు 71,380 మందికి రూ.4 వేలు అందించాము. భర్త చనిపోయిన వారు అనాథగా మిగిలిపోకూడదని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అన్నారు. జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేయబోతున్నాము. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తాము. రేషన్ వద్దనుకునే వారికి డీబీటీ పద్ధతిలో నగదు ఇస్తాము. గతంలో డోర్ డెలివరీ పేరిట ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ వాళ్లే తీసుకుని కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి మాఫియా రాజ్యాన్ని నడిపారని అన్నారు. ఈ ఏడాది జూన్‌లో డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తాం. అన్నదాత కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. మత్సకారుల సేవలో భాగంగా రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.5 కే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. త్వరలో నియోజకవర్గానికో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. అన్నారు.ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కు ఉత్తర్వులు ఇచ్చాం. పవర్ లూమ్ లకు 500, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల అకౌంట్‌కే నేరుగా గ్యాస్ డబ్బులు జమ చేస్తాం అన్నారు. వెనకబడిన వర్గాలకు ఆర్థిక చేయూతనందిస్తున్నామన్నారు. మహిళల భద్రతకు శక్తి టీం లు ఏర్పాటు చేశామన్నారు. యువత కోసం పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల హామీ నిలబెట్టుకుంటాను. ఏపీలో ఎలా పెట్టుబడులు పెట్టాలని ఢిల్లీలో పారిశ్రామికవేత్తలు అడిగారు. ఇక్కడ సీబీఎన్ ఉన్నాడు...రండి అని చెప్పాను అన్నారు. ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేయడం వారికి అలవాటుగా మారింది. బాబాయ్‌ని చంపి గుండెపోటుగా ప్రకారం చేసి తెల్లారేసరికి నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి డ్రామాలాడారు. గత ప్రభుత్వంలో టీటీడీలో కూడా అరాచకాలు చేసి ఇప్పుడు మనమేదో విఫలమైనట్టు విష ప్రచారం చేస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ లో మత కల్లోలాలు సృష్టిస్తే టీడీపీ వచ్చాక మత సామరస్యాన్ని కాపాడింది. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారు. మేమొచ్చాక ఫ్యాక్షన్ జాడ లేకుండా చేశాం. అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్రహాలనూ వదలకుండా విగ్రహాల రాజకీయం చేస్తున్నారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేద్దామనుకుంటున్నారు. వారి ఆటలు సాగనివ్వను అన్నారు.

పల్లంకుర్రు, మూలపాడు బ్రిడ్జ్, ముమ్మిడివరం, కాట్రేని కూడా ఆర్ అండ్ బి రోడ్డు, గోగులంక బ్రిడ్జ్ నిర్మాణం చేపడతాము. కుండలేశ్వరం ఫ్లడ్ బ్యాంక్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేస్తాం. చెయ్యేరు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం. నియోజకవర్గంలో విద్యార్థినుల కోసం బీసీ రెసిడెన్షియల్ స్కూలు, కాలేజీ మంజూరు చేస్తున్నాను. ఇటీవల గోదావరిలో స్నానానికి వెళ్లి విద్యార్థుల మృతి బాధించింది. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్ గ్రేషియా అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా పలువురు ముఖ్యమంత్రితో తమ కష్టాలు తెలుపుకున్నారు. తన భర్త కేన్సర్‌తో చనిపోయాడని, తనకు ముగ్గురు ఆడపిల్లలు. సొంత ఇల్లు కూడా లేదు. పూట గడవడం కష్టంగా ఉంది. వితంతు పింఛను ఇప్పించి, ఇల్లు కట్టించండని చెయ్యేరుకు చెందిన మడికి లక్ష్మి కోరింది. సిఎం మాట్లాడుతూ మడికి లక్ష్మి భర్త కేన్సర్‌తో చనిపోవడం బాధిస్తోందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. బిల్‌గేట్స్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో మెరుగైన సేవలకు ఒప్పందం కుదుర్చుకున్నాము. లక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆమెకు పెన్షన్‌తో పాటు ఇల్లు కూడా కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. త్సవటపల్లి నాగేంద్రరావు మాట్లాడుతూ మేము చిన్న కుటుంబం నుంచి వచ్చాము. ఆక్వాలో సంపాదించాము. పేదలకు సాయం చేయాలని అనుకుంటున్నాము. మడికి లక్ష్మి కుటుంబానికి ఆర్థిక చేయూత అందిస్తాము. ఆమె ముగ్గురు పిల్లల చదువు, వైద్య ఖర్చులు నేను భరిస్తాను అని హామీ ఇచ్చారు. నా భర్త ఇస్త్రీపని చేస్తాడు. మాకు ఉండటానికి ఇల్లు కూడా లేదు. ప్రభుత్వం ఆదుకోవాలని చెయ్యేరుకు చెందిన సత్యవతి ముఖ్యమంత్రిని కోరారు. సత్యవతి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సాయం చేయడానికైనా మేము సిద్ధంగా ఉన్నామని, అలాగే మరో ఐదు కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా ఆదుకుంటానని రామరాజు తెలిపారు. అనంతరం సిఎం చంద్రబాబు కార్యకర్తలు, నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

# 'ఐటీడీఏ'లో ఉపాధ్యాయ బదిలీ కౌన్సిలింగ్



రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గిరిజన సంక్షేమశాఖ పాఠశాలల్లో పనిచేయుచున్న వివిధ ఉపాధ్యాయులకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని రంపచోడవరం, బదిలీ చైర్మన్ కట్టా సింహాచలం పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశం హాలులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేయుచున్న వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, బదిలీల చైర్మన్ కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్, బదిలీల కన్వీనర్ కేఆర్ కల్పశ్రీ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.రుక్మాండయ్య బదిలీలకు సంబంధించిన నెంబర్లతో బదిలీల ప్రక్రియ ప్రారంభించారు. బదిలీలు నిర్వహించారు.ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఉపాధ్యాయుల బదిలీల చైర్మన్ కట్టా సింహాచలం మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేయుచున్న గ్రే 2 ప్రధాన ఉపాధ్యాయులు 32 మందికి, స్కూల్ అసిస్టెంట్ లెక్కలు 41 మందికి, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ 23 మందికి, స్కూల్ అసిస్టెంట్ బిఎస్ 36 మందికి, స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ 39 మందికి, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ 21 మందికి, స్కూల్ అసిస్టెంట్ తెలుగు 34 మందికి, స్కూల్ అసిస్టెంట్ హిందీ 43 మందికి, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లు 36 మందికి, క్రాఫ్ టీచర్ 3 (ముగ్గురికి) మ్యూజిక్ టీచర్లు 5(ఐదుగురికి) తెలుగు పండిట్ గ్రేడ్ 2, 11 మందికి, హిందీ పండిట్ గ్రేడ్2, 17 మందికి, పీఈటీలకు 11 మందికి, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు 36 మందికి, సెకండ్ గ్రేడ్ టీచర్లు ఆశ్రమ స్కూల్స్ 91 మందికి, ఎస్జీటీలు గిరిజన ప్రైమరీ స్కూల్స్ 125 మంది ఉపాధ్యాయులకు పారదర్శకతతో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మొత్తం 604 మంది వివిధ కేటగిరీలకు సంబంధించిన ఉపాధ్యాయులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉపాధ్యాయులు కోరుకున్న పాఠశాలలకు బదిలీలు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బదిలీల చైర్మన్ కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ బదిలీల కన్వీనర్ కె.ఆర్ కల్పశ్రీ, రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య తెలిపారు. అనంతరం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో నూటికి నూరు శాతం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని ఆయన అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన లెసన్ ప్లాన్లు తయారు చేసుకొని ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యను బోధించాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులందరికీ గూగుల్ ప్రొఫైల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యకు సంబంధించిన మార్పులు రావడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులకు విద్య బోధించుటలో ఎవరైనా అలసత్వం వహించిన ఎడల అటువంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులకు ఏమైనా సమస్యలు ఉన్నాయెడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామ తులసి, కృష్ణమోహన్, సుజాత, జల్లి శంభుడు, సోషల్ వెల్ఫేర్ సహాయక అధికారి యన్. మల్లేష్, డిడి కార్యాలయ పరిపాలన అధికారి బి. కిషోర్, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి రమణి, వివిధ ఉపాధ్యాయ సంఘాలు ప్రతినిధులు అదేవిధంగా ఉపాధ్యాయులు, కార్యాలయం సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కడపలో పదికి పది అనేది చంద్రబాబు పగటి కల

మొదటిపేజి తరువాయి

వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి మంత్రులు, ఎమ్మెల్యేలు, జేబులు నింపుకున్నందుకా? మూడేళ్ల బాలికపై అత్యాచారం జరిగితే కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించకపోగా సంఘీభావం కూడా తెలియజేయని మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్న ప్రభుత్వం గురించా అని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో ప్రజలు ఉపాధి లేక కుటుంబ పోషణ భారమైన సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతగా బాగుండకపోయినా ప్రజలకు మంచి చేయాలని సదుద్దేశంతో గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను రాజీ లేకుండా అమలుచేసి ప్రజలను ఆదుకున్నారని, గత ఏడాది కాలంగా కనీసం వాగ్దానం చేసిన ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉందని ఆమె ఎద్దేవా చేశారు. పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అయితే పేద ప్రజలను ఆరు మోసపూరిత పథకాలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వెన్నుపోటు పొడిచిన నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కడపలో పదికి పది సాధించేది జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వమే అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కడపలో జరిగింది 'మహానాడు'కాదని'మహాఫ్రాడు'అని విమర్శిం చారు. ప్రభుత్వం చేసిన అరాచకాలను ప్రశ్నించిన వైసీపీ కార్యకర్తలపైన, నాయకులపైన కేసులు పెట్టి బెదిరిస్తున్నారని, ఇలా ఎంతమందిని అన్యాయంగా అరెస్టు చేస్తారని, కోర్టులు కూడా దీనిని సుమోటోగాతీసుకుని ప్రభుత్వంపైన, పోలీసులపైన, అధికారులపైనా చర్యలు తీసుకునే రోజు త్వరలోనే వస్తుందని ఆమె అన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

మొదటిపేజి తరువాయి

కృషిచేస్తున్నారని, ఈసారి ఒక రోజు ముందుగానే ఫెన్షన్ మొత్తాలను అందజేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని, త్వరలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కేవలం ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజల మనసులలో కూటమి ప్రభుత్వం సుస్థిర స్థానాన్ని స్థిరం చేసుకుంటోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అరదాడి శివ, వనమాడి ధర్మారావు, అంగాడి దుర్గారావు, పినపోతు జీవరత్నం, పట్టా ధనలక్ష్మి, ఓలేటి పాండురంగ, కామాడి సుబ్బారావు, కర్రి రాజారావు, సేరు శ్రీను, అప్పారావు, వనమాడి సత్యనారాయణ, నరసింహమూర్తి, బలసాడి శ్రీను, పినపోతు దుర్గ, పాల్గొన్నారు.

# చిన్నారుల చిరు కోరిక తీర్చిన ముఖ్యమంత్రి



**అమలాపురం, మేజర్‌న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామ పర్యటనలో భాగంగా ప్రజావేదిక వద్ద అదే గ్రామానికి చెందిన కొంతమంది చిన్నారులు ముఖ్యమంత్రిని కలిసి క్రికెట్ ఆడుకోవడానికి క్రికెట్ కిట్ ఇప్పించవలసిందిగా కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నారులను ఆప్యాయంగా పలుకరించి ..వెంటనే జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌ను చిన్నారులకు క్రికెట్ కిట్ అందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చెయ్యేరు గ్రామ సర్పంచ్ చెల్లి సురేష్ ద్వారా చిన్నారులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. కిట్ అందుకున్న చిన్నారులు సంతోషం వ్యక్తం చేసి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# దుకాణాలు, పక్కా భవనాలు కూల్చివేత





## – కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ప్రధాన కేంద్రమైన రంపచోడవరంలో మెయిన్ రోడ్, కాంప్లెక్స్ రోడ్ లో శనివారం ఉదయం నుండి రోడ్లు పక్కన ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం ప్రారంభమైంది. ఆక్రమణలు తొలగింపు సందర్భంగా ఉదయం నుండి విద్యుత్ సరఫరా నిలిపివేసారు. రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది జేసీబి మిషన్లతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలను కూల్చివేత పనులు చేపట్టారు. మారేడుమిల్లి మండల కేంద్రంలోని శుక్రవారం ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగింపు పనులు ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజనేతర్లు పక్కా నిర్మాణాలు కొనసాగించడంపై చాలా కాలంగా ప్రభుత్వాధికారులకు గిరిజన సంఘాల నాయకులు ఫిర్యాదులు చేయడం జరుగుతుంది. అలాగే ప్రధాన రహదారులను ఆనుకుని అక్రమ నిర్మాణాలు కొనసాగించడపైన వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా యంత్రాంగం స్పందించింది. ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ఆదేశాలు మేరకు రంపచోడవరం డిఎస్పీ జి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తుతో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం వేగంగా ప్రారంభమైంది. మరికొన్ని రోజులు పాటు ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం కొనసాగుతుందని రంపచోడవరం తహశీల్దార్ పి.రామకృష్ణ పేర్కొన్నారు. ప్రధాన రహదారి మధ్య నుండి రోడ్డుకి ఇరువైపులా 15 మీటర్లు (సుమారు 50 అడుగులు) దూరం వరకూ ఆక్రమణలు తొలగిస్తున్నారు. పూర్వకాలం నుండి ప్రధాన రహదారులకు ఇరువైపులా వ్యాపారాలు చేసుకుంటున్న చిన్న చిన్న దుకాణదారులు ఆక్రమణలు తొలగింపుతో జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. గిరిజన వ్యాపారులకు మాత్రం ఎక్కడైనా స్థలం చూపిస్తామని అధికారులు ప్రకటించినా, గిరిజనేతర వ్యాపారుల పరిస్థితి మాత్రం అయోమయంగా మారింది. లక్షలాది రూపాయలు వెచ్చించి వ్యాపారం కోసం అభివృద్ధి చేసుకున్న భవనాలు షెడ్లు కుప్పకూలుతుంటే వ్యాపారులు భయాందోళనలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు. అయితే ఆక్రమణలు తొలగింపు వ్యవహారంలో అన్నిచోట్ల నిబంధనలు ఒకరకంగా లేవని కొంతమంది ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు రోడ్డు సైడ్ ఉన్నా వాటిని తొలగించడానికి అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపణలు ఉన్నాయి.

# విద్యార్థులకు కథలు, పుస్తక పఠనంపై వగాహన



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం జరిగింది. తాడిగడప సుబ్బారావు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



## – వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ

**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్** : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,27,080/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.67,407/-లు, కేశఖండన ద్వారా రూ.7,600/-, తులాభారం ద్వారా రూ.550/- లడూ ప్రసాదాల ద్వారా రూ.28,770/- ,స్వామి వారి కానుక ద్వారా రూ.3000/-, మొత్తం రూ.3,34,407/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ,ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ మరిడమ్మ దేవస్థానం నందు అన్నదానం తాత్కాలికంగా నిలిపివేత



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద జిల్లా దేవదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి పర్యవేక్షణలో దూరప్రాంతాల నుంచి అమ్మవారిని దర్శించు కోవడానికి వచ్చే భక్తుల సౌకర్యార్ధం దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించేవారు. దీనిలో భాగంగా అమ్మవారి జాతర సందర్భంగా ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంను జూన్1 నుండి తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందని కావున భక్తులు, ప్రజలు గమనించవలసినదిగా దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు.

తిరిగి జాతర అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించబడునని ఆమె తెలిపారు.

# కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో మండలంలోని చంద్రమాంపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పెద్దాపురం ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు రేలంగి వెంకట్రావు, చంద్రమాంపల్లి టిడిపి అధ్యక్షులు రేలంగి బుజ్జిలు అన్నారు. శనివారం గ్రామంలోని పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని ఫించన్ల పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించి, మాట్లాడుతూ ఎమ్మెల్యే చినరాజప్ప ఆధ్వర్యంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఫించనుదారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కార్యక్రమంలో ఎంపీడీవో



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో యాదగిరిశ్వరరావు తనిఖీ చేశారు. శనివారం తాళ్లపాలెం, కింద్ర, లబ్బర్తి, రాజవొమ్మంగి గ్రామాలలో సచివాలయ సిబ్బంది అందజేస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవోతనిఖీ చేసి లబ్ధిదారులకు పింఛన్లు అందచేశారు.

# రైతులు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించాలి




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో శనివారం రైతు సేవా కేంద్రం వద్ద పెద్దాపురం డిడిఎఫ్ టి.సి.హరి అధ్యక్షతన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ఆత్మ పిడి వై.జ్యోతిర్మయి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రైతు పొలాల్లో ఎటువంటి పురుగులైన, తెగులైన కనిపించన వెంటనే శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలని ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆమె తెలిపారు. కె.వి.కె.వెటర్నరి డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వెటర్నరి శాఖలో ఉన్న పథకాల గురించి వివరించారు. శాస్త్రవేత్తలు రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్దతులను ఉపయోగించుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. ఎఫ్టిసి, డిఆర్సి డిడిఎ బి.వి.ఎస్.సి.హరి మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని వరి పంటలపై మొగ్గు చూపడమే కాకుండా మెరక వ్యవసాయంలో అపరాలు, చిరుధాన్యాలు వంటి పంటలపై దృష్టి పెట్టాలని, సేంద్రియ, వ్యవసాయ పద్దతులు అవలంబించి ఆరోగ్యకరమైన పంటలను పండించాలని రైతులకు సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాల గురించి, ఉద్యానవన శాఖ నిర్వహిస్తున్న పథకాల గురించి, సబ్సిడి గురించి, మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్సిడిల గురించి, వికసిత్ కృషి సంకల్స్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకుని రైతులకు ఆయా శాఖల అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిడి హరి, ఏఓ సంజయ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారిణి ఎం.సుజాత, ఎఫ్.టి.సి. ఏఓ సంజీవ్, కె.వి.కె. సైంటిస్టులు డా.అబ్దుల్, డా.శ్యామల, డా.మురళీధర్, డి.సంజీవ్ కుమార్, ఎన్.బాబూరావు, ఏఈఓలు, పిఎంఎఫ్బివై సిబ్బంది, కట్టమూరు గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


# కుమ్మూరు క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన చింతూరు యూఎఫ్‌సి టీమ్



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని కుమ్మూరు గ్రామంలో సుమారు నెలరోజులుగా కుమ్మూరు యువత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్లో సుమారు 60 టీములు పాల్గొనగా ఈరోజు చింతూరు యూ ఎఫ్ సి మరియు ఆర్యూర్ ఫైనల్ కు చేరుకున్నాయి. మొదట అర్యూర్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నారు. చింతూరు యూ ఎఫ్ సి టీం 138/6 నిర్దేశ 15 ఓవర్లలో రన్స్ చేయగా 139 విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్యూర్ టీం 78 పరుగులు వద్ద 13వ ఓవర్ లో ఆల్ అవుట్ అయ్యారు. చింతూరు యు ఎఫ్ సి టీం టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి 70 వేల రూపాయలు చింతూరు యు.ఎఫ్.సి గెలుచుకున్నారు. అర్యూర్ టీం కి 40 వేలు ద్వితీయ బహుమతి కుమ్మూరు టోర్నమెంట్ నిర్వాహకులు అందజేశారు.

ఇదిలా ఉండగా ఇటీవలే ప్రమాదవశాస్తూ సీలేరు నదిలో గల్లంతై మరణించిన నాగుల దిలీప్ కుమార్ అనే క్రీడాకారుడికి చింతూరు యుఎఫ్‌సి టీం వారు తమ మొదటి బహుమతిని మొత్తం 70 వేల రూపాయలు దిలీప్ కుటుంబానికి అందజేశారు. స్నేహానికి మించింది లేదు అని అన్నిటికన్నా స్నేహమే మిన్న అని చింతూరు యువత మరొకసారి నిరూపించారు. చింతూరు యువత క్రీడాకారులు మాట్లాడుతూ మేమందరం కుమ్మూరు క్రికెట్ టోర్నమెంట్ విజయం విజయం సాధించామంటే దిలీపే మమ్మల్ని దగ్గరుండి గెలిపించాడు అని, దిలీప్ మాతో భౌతికంగా లేకపోయినా ఎప్పుడూ మాతో చిరస్థాయిగా నిలిచిపోతాడని క్రీడాకారులు పేర్కొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్స్‌ను అభినందించిన డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి




కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ కూచిపూడి నాట్యాలయం నాట్య కళాకారులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం పొందినట్లు సంస్థ కార్యదర్శి టి తేజేశ్వరరావు తెలిపారు. కాకినాడ శ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ కూచిపూడి నాట్యాలయం విద్యార్థులు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ సాధించారు. 2023 డిసెంబర్ లో హైదరాబాద్ గచ్చిబౌలి క్రీడా ప్రాంగణంలో భారత ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమం నిర్వహించింది. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 4,218 మంది ఒకే వేదికపై కూచిపూడి నృత్యప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో కాకినాడ శ్రీ వాగ్దేవినృత్య నికేతన్ కు చెందిన బి కావ్య, ఎస్ గంగా ఉమామహేశ్వరి, సిహెచ్ బాల భవిష్క, పి వీరలక్ష్మి ప్రణతిలకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ వారు బంగారు పతకాలను, ప్రశంసా పత్రాలను పంపించారు. ఈ సందర్భంగా రికార్డ్ హెూల్డర్స్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రశంసా పత్రాలను ఆదిత్య విశ్వవిద్యాలయ కులపతి, విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ కళను విశ్వవ్యాప్తం చేస్తున్న చిన్నారులను అభినందించి, వారికి శిక్షణ ఇస్తున్న నాట్య గురువు కళ్యాణి తేజేశ్వరరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో పవన్ కంప్యూటర్స్ ప్రొప్రైటర్ సిహెచ్ పవన్ కుమార్, శ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ సెక్రటరీ టి.తేజేశ్వరరావు, డాన్స్ టీచర్ కళ్యాణి పాల్గొన్నారు.

# భక్త జనంతో సోబిల్లిన వాడపల్లి క్షేత్రం

## – గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించిన వాడపల్లి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లు తున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. రాష్ట్రాల నుండి వేలాదిమందిభక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం తదితర కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. శనివారం స్వామివారి ఆదాయం రూ.54 లక్షలు సమకూరింది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# వైసిపి రాష్ట్ర యువజనవిభాగం కమిటీ జనరల్ సెక్రెటరీగా మురళీకృష్ణ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** వైసిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ గా రాజవొమ్మంగి మండలానికి చెందిన కొంగరమురళీకృష్ణ ను నియమించినట్లు ఉత్తర్వులు రావడం జరిగిందని పార్టీ మండల ప్రెసిడెంట్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. తన సేవలనుగుర్తించు ఎంపిక చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, మండల ప్రెసిడెంట్ రామకృష్ణ, దాట్ల వెంకటేశ్వరరాజు, నాగులపల్లి కుసరాజు అలానే పార్టీ నాయకులకు కార్యకర్తలకు జడ్డంగి సర్పంచ్ మురళీకృష్ణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రెయిన్ స్ట్రోక్, అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** ఆలమూరు మండలం మూలస్థానం గ్రామానికి చెందిన మట్టపర్తి రాంబాబు బ్రెయిన్ స్ట్రోక్ రావడం వలన నరాలు పగిలి హాస్పిటల్లో ఐసియూలో ట్రీట్మెంట్ పొందుతు ఆర్థిక సహాయం కోసం అక్షయ సేవాసమితిని కోరగా వారు బాధితుని ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడం చేత శనివారం అ సేవా సంస్థ నుండి 10,000 రూపాయలు; కే.పావని 1000 రూపాయలు ; మిరియాల సుబ్బరాజు 1000 రూపాయలు; కొల్లూరి వెంకటలక్ష్మి 500 రూపాయలు; లంకె వెంకటేశ్వర్లు 500 రూపాయలు మొత్తం 13 వేల రూపాయలు అక్షయ సంస్థ సభ్యుల చేతుల మీదుగా వాళ్ల అబ్బాయికి ఇవ్వడం జరిగింది. దీనికి సహకరించిన అక్షయ సేవా సంస్థ సభ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు.

# జెఎన్టీయుకె విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థుల యోగా ప్రదర్శన






**కాకినాడ,మేజర్‌న్యూస్** : జెఎన్‌టియుకె ఎన్‌ఎస్‌ఎస్ సెల్, స్పోర్ట్స్ & ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం ఎన్‌టిఆర్ బీచ్‌లో విద్యార్థులు యోగా ప్రదర్శన నిర్వహించారు.

ఉపకులపతి ప్రొ.సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ సూచనల మేరకు యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా జెఎన్‌టియుకెలో నెల రోజులపాటు మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు విద్యార్థులకు, చిన్నారులకు, బోధన మరియు బోధనేతర సిబ్బందికి, ప్రజలకు యోగా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని యూనివర్శిటీ ఎన్‌ఎస్‌ఎస్ సెల్ కో-ఆర్డినేటర్ డా. జి.శ్యామ్‌కుమార్ తెలిపారు. ఎన్‌టిఆర్ బీచ్‌లో విద్యార్థులు యోగా ప్రదర్శన నిర్వహించి ప్రజలకు మరియు సందర్శకులకు యోగాపై అవగాహన కల్పించారు. యోగా సాధన ద్వారా శరీరం, మనస్సు మధ్య సమతుల్యత ఏర్పరుస్తుందని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు.

యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకుని మానసిక ఒత్తిడిని అధిగమించి సంతోషంగా జీవించవచ్చునన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రతీ శనివారం యోగాకు సంబంధించి పలుఅంశాలపై పోటీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో యోగా శిక్షకురాలు డా. సిహెచ్.సుధాదేవి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్య చెరువు కాలనీకి రేషన్ డిపో కేటాయించండి



**– స్థానిక ఎమ్మార్వోకు జగ్గయ్య చెరువు జనసేన నాయకుల వినతి**

**పిఠాపురం, మేజర్ న్యూస్** : సుమారు 2000 మంది జనాభా మరియు రేషన్ కార్డులు కలిగిన జగ్గయ్య చెరువు కాలనీకి చౌక ధరల దుకాణం (రేషన్ డిపో) కేటాయించాలని స్థానిక జనసేన నాయకులు బాలిపల్లి రాంబాబు ఆధ్వర్యంలో పిఠాపురం తాసిల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగాబాలిపల్లి రాంబాబు మాట్లాడుతూ జగ్గయ్య చెరువు కాలనీలో సుమారుగా 200 మంది రేషన్ కార్డులు కలిగి ఉన్నారని, అటువంటి కాలనీకి రేషన్ డిపో కేటాయించాలని కోరుతున్నామన్నారు. రేషన్ డిపోకు వెళ్లి రేషన్ తెచ్చుకోవాలంటే సుమారు రెండు మూడు కిలోమీటర్ల సుదూర ప్రాంతంలో ఉన్న డిపోలను ఆశ్రయించాల్సి వస్తుందని, తద్వారా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. శాశ్వత షాపు ఏర్పాటు చేయడానికి సమయం పడుతుంది కాబట్టి తాత్కాలికంగా ఒక షాపు కాలనీకి కేటాయించమని కోరుతున్నామన్నారు. తాసిల్దార్ వారికి వినతిపత్రం అందించగా సానుకూలంగా స్పందించారని, పిఠాపురం పర్యటనకు వస్తున్న పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కు కూడా వినతిపత్రం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్య చెరువు జనసేన నాయకులు గాది కోటేశ్వరరావు, బండి రవి, శేఖర్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సక్రమంగా రేషన్ సరుకులు అందించాలి..

## –చైర్ పర్సన్ అలమండ..



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సూచించిన ప్రకార మే పౌరసరఫరాల డిపోలు పనిచేయాలని నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య సూచించారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా సూచనల మేరకు శనివారం ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయం చైర్మన్ చాంబర్ లో డిపో డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అలమండ మాట్లాడుతూ రేషన్ కార్డు జరిగిన అర్హులందరికీ సక్రమంగా సరుకులు అందించాలన్నారు. ఇప్పటివరకు వాహనాలపై సరఫరా చేసిన బియ్యాన్ని డిపోలో సప్లై చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి పౌరసరఫరాల డిపో డీలర్లు ప్రజలకు ఉన్న మధ్య దూరాన్ని తొలగించవచ్చు అన్నారు. తమ విధులకు హాజరవుతున్న డీలర్లకు శు భాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో 14 డిపోలు ఉండగా ఆయా డీలర్లకు పలు సూచనలు సలహాలు అందజేశారు. పేదలకు బియ్యాన్ని అందించే పౌరసరఫరాల డిపోలు సేవా తత్పరత కలిగి అంకితభావంతో పనిచేయాలన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో డిపో డీలర్లకు కార్డు హోల్డర్లకు సంబంధం బాంధవ్యాలు దూరమయ్యాయని వాటిని మరలా పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వం సూచించిన ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు పౌర సరఫరాల డిపోలు తప్పనిసరిగా పనిచేయాలన్నారు. 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు విధిగా డిపోలు తెరిచి ఉంచాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల వారికి, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు తమ ఇంటి వద్దకే రేషన్ అందించే బాధ్యతను డిపో డీలర్లు తీసుకోవాల్సిందన్నారు. ప్రతి ఒక్కరికి రేషన్ సరుకులు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అలమండ చలమయ్య, తొండారపు రాంబాబు, కార్యకర్తలు గునాపు అప్పలరాజు, జామి ఆదినారాయణ, రౌతు సుబ్బారావు, పైల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేషన్ పంపిణీ ప్రారంభం

## – ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే రాజప్ప

**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ 1 నుండి రేషన్ డిపోల వద్ద రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించనున్న నేపథ్యంలో పెద్దాపురం నియోజకవర్గంలో పెద్దాపురం పట్టణంలో 1వ తేది ఉదయం 8 గంటలకు షాపు నెం.6 వద్ద ఈ కార్యక్రమం ప్రారంభించబడునని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొననున్నారని తహశీల్దార్ పేర్కొన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : రాజవొమ్మంగి వెలుగు ఆధ్వర్యంలో జరుగుతున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీడీవో యాదగిరి ఈశ్వర రావు శనివారం తనిఖీ చేశారు. మహిళలు ఉచిత శిక్షణ తీసుకొని ఉపాధి పొంద వచ్చని ఎంపీడీవో అన్నారు. నెల రోజుల నుండి వెలుగు ద్వారా 32 మంది రోజుకు రెండు షిఫ్టుగా కుట్టు మిషన్ శిక్షణ పొందుతున్నట్లు ఏపీఎం రామాంజనేయులు తెలిపారు. కుట్టు శిక్షణలో 75% హాజరు ఉన్న వారికి మూడు నెలల ట్రైనింగ్ కాలం అనంతరం కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఏపీఎం తెలిపారు.

# ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న బిఎస్ఎఫ్ ఎస్సైకు ఘన స్వాగతం



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్‌న్యూస్** : పెహల్గాం దారుణకాండకు ప్రతీకారంగా భారత్ పాకిస్తాన్‌పై చేసిన దాడుల్లో భారత ఆర్మీతో కలిసి బిఎస్ఎఫ్ ఎస్సై రేగుళ్ల దేవానందం పాల్గొన్నారు. అనంతరం శలవులపై శనివారం తన స్వగ్రామం వేమగిరి గట్టుకు చేరుకోవడంతో పెద్ద ఎత్తున అతని స్నేహితులు సన్నిహితులు ఎయిర్పోర్ట్ నుండి స్వాగతం పలికి ఇంటికి తోడ్కొని వచ్చారు. 40 సంవత్సరాలుగా బోర్డర్ ఆఫ్ సెక్యూరిటీ ఫోర్సు (బి ఎస్ ఎఫ్) నందు లో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం కాశ్మీర్ శ్రీనగర్ ఎయిర్పోర్టులో ప్రొటెక్షన్ విభాగంలో ఈయన ఎస్సైగా కొనసాగుతున్నారు. అయితే ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో మే ఒకటో తారీకు నుండే ఆర్మీతో కలసి సంయుక్తంగా పనిచేసామని శత్రు దేశ దాడులను తిప్పి కొట్టడంలో తాము విజయం సాధించామని ఆయన చెప్పారు. శ్రీనగర్ విమానాశ్రయాన్ని కూల్చేందుకు శత్రుదేశం డ్రోన్లను పలుమార్లు ప్రయోగించిందని వాటిని సమర్థంగా ఎదుర్కొని నేలకూల్చామని ఆయన చెప్పారు. యుద్ధ విరమణ జరిగినా గాని సీజ్ ఫైర్ ప్రకటించిన తర్వాత కూడా అనేక డ్రోన్లతో తమ ఎయిర్పోర్టుపై విరుచుకుపడ్డారని వాటిని సైతం నేలకూల్చి ఏ విధమైన నష్టం వాటిల్లకుండాదీటుగా ఎదుర్కొన్నామనిచెప్పారు.భారతఆర్మీ పంజాబు జమ్మూ ప్రాంతాలనుండి ఫైటర్ల ద్వారా దాడులు నిర్వహించిందని దీంతో శ్రీనగర్‌పై శత్రుదేశం దాడి చేసినప్పటికీ వాటన్నిటిని వమ్ము చేసి భారతదేశ సౌర్య ప్రతాపాలను చాటి చెప్పడంలో తాము కూడామందున్నామన్నారు.యుద్ధంలో భాగస్వా ములైనందుకు ఎంతో గర్వంగా ఉందనిఆయన వివరించారు. ఆపరేషన్ సింధూర్లో భారత పదాతి దళాలతో బిఎస్ఎఫ్ కలిసి సమర్థవంతంగా శత్రు దేశ దాడులకు సమాధానం చెప్పిందని దేశ ప్రధాని భారత ప్రభుత్వం కితాబు నివ్వడం మాకు మరింత ప్రోత్సాహంగా ఉందని ఆయన వివరించారు కాగా కాటన్ బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్ 82నాటి ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**ఎటపాక,మేజర్‌న్యూస్** : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక పంచాయతీలోనీ చెన్నంపేట గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాటి చలపతిరావు మాట్లాడుతూ జూన్ ఒకటో తారీకు ఆదివారం కావడం వల్ల జూన్ నెలకి సంబంధించిన పెన్షన్ మే 31వ తేదీ శనివారం నాడు పంచి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఎటువంటి ఇబ్బంది కలగాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టి ఇవ్వడం జరిగిందని, అలాగే జూన్ 12వ తేదీన తల్లికి వందనం మరియు స్పౌజ్ పింఛన్ల పంపిణీ అలాగే అన్నదాత సుఖీభవ పథకాలు జూన్ నెలలోనే ఇస్తారని, ఆగస్టు 15 నుండి మహిళలకు బస్సు ఫ్రీ పథకాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండలం ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు..




**జిల్లాలో 12 నుంచి 20 వరకు పాఠశాలల్లో తప్పనిసరిగా యోగ కార్యక్రమం చేపట్టాలి. అధిక వర్షాలు హెచ్చరికలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్** : జిల్లాలో ప్రజలందరూ యోగాంధ్రలో స్వచ్ఛందంగా భాగం కావాలని, నమోదు చేయడం కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టవలసి ఉందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు .శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్, యోగాంధ్ర జిల్లా నోడల్ అధి కారి ఎస్ చిన్న రాముడు ఇతర అధికారులు యోగాంధ్ర, పీఎం సూర్య ఘర్, పర్సెప్షన్ సర్వే పై జిల్లా అధికారులతో సమావేశం అవుతూ జిల్లాలోని ఎంపీడీవో లతో మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ యోగా పై ప్రతి మండలంలో పోటీలు నిర్వహించా లన్నారు. మెడిటేషన్, సూర్య నమస్కారాలు, యోగాలో ఉన్న ఆసనాలను వివిధ కేటగిరీలుగా విభజించి పోటీలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయడంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ, అంగన్వాడీ, వ్యవసాయ శాఖ రైతులతో యోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం లో స్వచ్ఛందంగా ముందుకు వొచ్చే వారి వివరాలు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ లు టార్గెట్ ప్రకారం చేయించాలని తెలిపారు.గ్రామాల్లో ఐదు సెంటర్లు కచ్చితంగా ఎంచుకొని గ్రామాల్లోని ప్రజలతో యోగా చేయించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్స్ యోగ పై సుమారు పదిమందికి తక్కువ కాకుండా యోగపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు.యాప్‌లో తప్పనిసరిగా ప్రతిరోజు యోగపై నమోదు చేయాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ స్త్రీలు, జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం కూలీలతో ఒక వేదికను ఏర్పాటు చేసు కొని యోగా చేసే విధంగా అందరికీ అవగాహన కల్పిం చాలన్నారు. ప్రతి గ్రామం / వార్డు ప్రచారంలో పాల్గొనేలా చూడటం ద్వారా ప్రతి మండలం, వార్డు మరి యు గ్రామంలో పౌర నమోదు లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. శిక్షకులతో శిక్షణలు నాణ్యతతో మరియు ప్రోటోకాల్‌ల ప్రకారం నిర్వహించాలన్నారు. ఇందుకు వ్యక్తిగతంగా శిక్షణలను పర్యవేక్షణ చెయ్యడం తప్పనిసరి అన్నా రు. ప్రాధాన్యతా ప్రాతిపదికన పూర్తి చేయడానికి మాస్టర్ ట్రైనర్స్ తో మ్యాపింగ్ చేయాలన్నారు. శిక్షకుల పేర్లు నమోదు చేసుకునే అవకాశం జూన్ 2 వరకు పొడిగించడం జరిగిందని, అందుకు అనుగు ణంగా మాస్టర్ ట్రైనర్స్ గుర్తించి, ఆయా ప్రాంతాల్లో సర్వే ద్వారా ఆసక్తి చూపిన ప్రజలను మ్యాపింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లు మరియు ట్రైనర్ల లాగిన్లు ఇవ్వడం జరిగిందని, శిక్షణా తరగతులు హాజరైన శిక్షకులనీ హాజరును గుర్తించి, మండల స్థాయి అధికారులు ధృవీకరణను నిర్ధారించాల్సి ఉంటుందన్నారు. జూన్ 3 నుండి పౌరులకు శిక్ష ణ కార్యక్రమం కోసం షెడ్యూల్ రూపొందించడం జరిగిందనీ, పౌరులకు శిక్షణ ఇవ్వడానికి ప్రతి గ్రామం/వార్డుకు సూక్ష్మ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. వేదికలను గుర్తించి అన్ని - పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ప్రొజెక్టర్ మరియు ఇతర లాజిస్టికల్ ఏర్పాట్లు చేయండం ద్వారా యోగాంధ్ర కార్యక్రమం ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లడం సాధ్యం అవుతుందని తెలిపారు.జాన్ 8వ తేదీన సీనియర్ సిటిజన్స్‌తో జిల్లా, డివిజన్, మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంపై ఇప్పటి నుంచి కార్యాచరణ రూపొందించాలన్నారు. యోగా పోటీలలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయడం పట్ల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు.జూన్12నుంచి20 వరకు పాఠశాలల్లో తప్పనిసరిగా యోగా కార్యక్రమాలు చేపట్టడంపై దృష్టి సారించాలని ఆదేశించారు.

తుఫాన్లు వచ్చే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు మండల అధికారులు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా నీరు నిలవకుండా డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపట్టడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా నీరు కలుషితం అవ్వకుండా చూడాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు నీటి శాంపిల్స్ ను పంపించి నీటిని పరిశీలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పాత భవనాలు కోల్పోయే ప్రమాదం ఉందని, మండల తాహాసిల్దార్లు, వీఆర్వోలతో ప్రతి గ్రామంలో పరిశీలించి పాత భవనాలు, ఏమి ఉన్నాయో గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసు కోవాలని తెలిపారు.

జూన్ 5వ తేదీన హరిత ఆంధ్రప్రదేశ్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించాలని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని సూచించారు. సహజ వనరుల సంరక్షణ విషయంలో భాగంగా ప్రతి సొంత ఇళ్లు కలిగిన లబ్దిదా రులు పీఎం సూర్య ఘర్ పథకం సద్వినియోగం చేసుకొని విధంగా చర్యలు తీసుకోవాల ని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. వివిధ వర్గాల వారికి ప్రభుత్వం అందచేస్తున్న సబ్సిడీ పొందే అవకాశం పై ప్రజలకి అవగాహన కల్పించాలని సూచించారు. పీఎం సూర్య ఘర్ పథకం లో నమోదు కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యక్తిగత, గ్రూప్ హౌసెస్, అపార్ట్మెంట్ లలో కూడా పీఎం సూర్య ఘర్ పథకం వర్తింపు కు చెందిన మార్గదర్శకాలు ఉన్నా యని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డీఆర్వో టి. సీతా రామమూర్తి, సిపిఓ / జె డి ఎల్ అప్పల కొండ, డిఆర్డిఏ పిడి, ఎన్. వి వి ఎస్. మూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కే ఎన్ జ్యోతి, డీఈవో కే వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ యువజన విభాగ జాయింట్ సెక్రెటరీగా ఎంజికె కిషోర్



**కాకినాడ మేజర్ న్యూస్:** వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర యువజన విభాగ కమిటీ నియామకం జరిగింది.కాకినాడకు చెందిన సీనియర్ యువ నాయకులు, మాజీ కార్పొరేటర్ ఎంజికె కిషోర్ కు స్థానం లభించింది.ఈ మేరకు ఎంజికె కిషోర్‌ను పార్టీ అదీస్థానం యువజన విభాగ కమిటీలో జాయింట్ సెక్రటరీలలో ఒకరిగా నియమించింది. కాగా ఈ పదవి పట్ల కిషోర్ హర్షం వ్యక్తం చెయ్యగా కాకినాడకి చెందిన వైసీపీ నాయకులు, మాజీ కార్పొరేటర్‌లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ గా నియమించిందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ కి, కాకినాడ మాజీ ఏం ఎల్ ఏ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా తన అభిమాన నాయకులు కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆశీస్సులతో తనకు రాష్ట్రస్థాయి పదవి వచ్చిందన్నారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ అదేవిధంగా కాకినాడ మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సూచనలతో కిందిస్థాయి కార్యకర్తలకు గుర్తింపు వచ్చేలా చేస్తూ కిందిస్థాయి క్యాడర్ తో పాటు వైసిపి ఇతర విభాగాల నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కోసం, వైఎస్ జగన్ ను 2029 లో మరల సీఎం చేయడం కోసం అహర్నిశలు కష్టపడి పని చేయడం జరుగుతుందని కిషోర్ తెలిపారు.

# ఆక్రమణలు తొలగించాల్సిందే

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు, సీసీఎల్ఏ మార్గ దర్శకాలు ప్రకారం ఆక్రమణలు తొలగించాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ శనివారం పేర్కొన్నారు. నది గర్భాలు ప్రభుత్వ పోరంబోకు భూములు, వాగులు, ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆక్రమణలను ఎనిమిది వారాల్లోపు తొలగించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అలాంటి ఆక్రమణలు గుర్తించి స్వచ్ఛందంగా నిబంధనలు మేరకు తొలగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.

# ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన ఎంపీపీ గొల్లపల్లి



**ఏలేశ్వరం,మేజర్ న్యూస్** : జె.అన్నవరం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అద్దె భవనంలో కొనసాగుతున్న కారణంగా నిరుపయోగం గా ఉన్న ప్రభుత్వ భవనంను శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభరాజా ఆదేశాలతో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) మండల పరిషత్ నిధులతో అత్యవసరంగా ప్రజా ప్రయోజనార్థం తాత్కాలిక పీహెచ్‌సి ఆసుపత్రి భవనం నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు మందపాటి అలర్రాజు బజింకల కన్నా రావు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకరోజు ముందుగానే సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

**రాత్రి 8 గంటల వరకు 2,18,966 (93.61%) మందికి పెన్షన్ పంపిణీ - జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : జిల్లా వ్యాప్తంగా 2,33,924 మందికి రూ.102 కోట్ల 19 లక్షల 22 వేల ను ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ లో భాగంగా రాత్రి 8గంటలవరకు2,18,966 (93.61%) రూ.95,25,50,500 పంపిణీ చేయడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.శనివారం రాజమండ్రి రూరల్ పిడింగోయి గ్రామ పంచాయతీ నాలుగో వార్డ్‌లో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు. స్థానిక 4 వ వార్డు కోనేరు పేట కి చెందిన చీరా రమణమ్మ కు రూ.4000 వేలు వృద్యాప పెన్షన్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, పూర్తిగా మంచానికే పరిమితం అయిన రమణమ్మకు వైద్య అధికారులు ద్వారా తగిన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆర్థరైటిస్‌తో బాధపడుతూ దీర్ఘకాలికంగా మంచానికే పరిమితం అవ్వడం జరిగిందనీ కుటుంబ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఈసందర్భంగా పై విధానం స్పందించిన కలెక్టర్ తగిన వైద్య పరీక్షలు చేయాలని, తదుపరి మంచానికి పరిమితం అయిన రమణమ్మకు పెన్షన్ పెంపుపై తగిన ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి ఎంపీడీవోకేఎస్ ఆర్మ్ స్ట్రాంగ్ తదితరులు పాల్గొన్నారు .